02082024-DIS-04_Layout 1 8/2/2024 4:01 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

మంటగలిసిన మర్యాద

'దొరల నీకు కనుల నీరు దొరలదీ లోకం.. మగ దొరలదీ లోకం' అనే ఉద్వేగ భరిత సినీ గేయ పంక్తులు గుర్తుకువస్తున్న సందర్భం ఇది. ఏం జరుగుతున్నది? ఎక్కడికి పోతున్నాం? నిండుసభలో ఆడ బిడ్డలు అవమానపడి కన్నీరు పెట్టిన ఘట్టం ఏదో పురాణేతిహాసాల్లోది కాదు. ఇప్పుడే, ఇక్కడే మనం ఎన్నుకున్న చట్టసభలో జరుగుతున్నది. సభా నాయకుడి హోదాలో హుందాగా వ్యవహరించాల్సిన ముఖ్య మంత్రి నేలబారు మాటలతో మర్యాదను మంటగలపడం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. రేవంత్‌రెడ్డికి తాను ముఖ్యమంత్రినన్న సంగతి ఇంకా పూర్తిగా ఒంటబట్టినట్టు లేదు. అదీ మహిళా సభ్యుల గురించి కావడం మరింత బాధాకరం. 'యత్రనార్యస్తు పూజ్యంతే' అన్న సూక్తి ఏమైపోయింది! సభలో చమత్కారాలు ఫరవా లేదు. కానీ, మహిళా సభ్యులనుద్దేశించి దారుణమైన వెటకారాలకు పాల్పడటాన్ని ఎలా స్వీకరించాలి? తానిప్పుడు ప్రతిపక్షం కాదు, పాలకపక్ష నేతగా, ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టానని ఆయన మరిచిపోతున్నారా?

నిన్న మొన్నటివరకు అధికారం అందనిపండుగా ఉన్నప్పుడు వీధుల్లో వీరంగం వేసి ఉండవచ్చు. నోటికొచ్చినట్టు మాట్లాడి ఉండ వచ్చు. కానీ రాష్ట్రంలో ఉన్నతస్థాయి పదవిలో ఉంటూ, గౌరవ శాస నసభలో మాట్లాడుతున్న సమయంలో అదే ధోరణిలో పోతానంటే ఎలా? తానిప్పుడు ప్రశ్నించే స్థితిలో లేరు. జవాబు చెప్పాల్సిన బాధ్యతలో ఉన్నారు. సభా మర్యాదలు గుర్తుంచుకొని వెనుకా ముందూ చూసుకుని మాట్లాడాల్సి ఉంది. సభను ఎవరైనా పక్కదారి పట్టిస్తే తాను సరైన దిశలో సాగేలా చూడాలి. కానీ, తానే సభను పక్క దారి పట్టిస్తే ఎలా? కేవలం మహిళలనే కారణంగా వివక్షాపూరితంగా మాట్లాడితే చెల్లుతుందా? మహిళను ప్రధానిగా, రాష్ట్రపతిగా ఎన్ను కొని గౌరవించుకున్న దేశం మనది. రాజకీయాల్లో మహిళలు రాణిం చడమే గిట్టనట్టుగా మాట్లాడటం ద్వారా రేవంత్ ఏం చెప్పదల్చుకు న్నారో అర్థం కావడం లేదు. పైగా మహిళాసభ్యులను కించపర్చేం దుకు ఆయన ఉటంకించిన ఉదంతాలకు సభలో జరుగుతున్న చర్చతో ఏ మాత్రం సంబంధం లేదు. పైగా సభ వెలుపల కూడా తన మాటలను సమర్థించుకుంటూ మాట్లాడటం విడ్డూరం. మహిళాస భ్యులు కంటతడి పెట్టేలా వ్యవహరించిన ఆయనలో ఎలాంటి పశ్చా త్తాపం లేదని అది సూచిస్తున్నది.

ఎంతో నిగ్రహం కలవారు సైతం అప్పుడప్పుడు అదుపు తప్పి మాటజారడం జరగవచ్చు. అలా జరిగినప్పుడు మర్యాదకు, సంస్కా రానికి లోబడి క్షమాపణ కోరడమనేది లోకరీతిగా వస్తున్నది. బాధ్య తాయుతమైన పదవులు నిర్వహించేవారి నుంచి ఇది మనం కనీసంగా ఆశిస్తాం. కానీ రేవంత్ తీరు మాత్రం నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు, నా ఇచ్ఛయే గాక నాకేటి వెరపు అన్నట్టుగా ఉంది. ఆయ నను ఏదో నిస్పృహ లేదా అభద్రత వెంటాడుతున్నట్టుగా అనిపి స్తుంది. ఏదో ఆందోళన తరుముతుంటే తప్ప ఆ స్థాయిలో మాటలు జారడం అనేది జరుగదు. మహిళలను గౌరవించాలని ఒక ముఖ్య మంత్రికి గుర్తుచేయాల్సిన అవసరం ఏర్పడటమే దురదృష్టకరం. ఆడ బిడ్డలను 'నీ పాదం మీద పుట్టు మచ్చనై' అంటూ అపురూపంగా ఆద రించుకునే తెలంగాణ గడ్డ ఇలాంటి ధోరణులను ఎంతమాత్రం సహించదు. మొన్నటి ఎన్నికల్లో మోసపోయి గోసపడుతున్నమని వాపోతున్న మన సమాజం వీటన్నిటినీ గమనిస్తూనే ఉన్నది. విపరీత ధోరణులకు సరైన సమయంలో కర్రుగాల్చి వాత పెట్టడం తెలంగాణకు తెలుసు అన్న తెలివిడి పాలక పెద్దలకు అవసరం!

ఎన్నికల్లో పోటీచేసే వయస్సు తగ్గించాలె..

మనది వృద్ధ రాజకీయ నేతలున్న యువ దేశం. యువ భారత్‌కు యువ రాజకీయ నాయకులు ఎంతో అవసరం. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 ఏండ్లకు తగ్గించాలి. ఇది కేంద్ర ప్రభుత్వానికి నా సూచన.

- రాఘవ్ చద్దా, ఆప్ రాజ్యసభ ఎంపీ

మాటతీరు చౌకబారు

శ్రీశైల్‌రెడ్డి పంజుగుల
90309 97371

రేవంత్ వాచాలతకు అడ్డూ అదుపూ ఉండదు. పితృ స్వామ్యం, ఫ్యూడల్ మనస్తత్వం సహా వ్యక్తిగత లంపెనిజం కూడా తోడైతే వచ్చే మాటలు ఇవిగో ఇట్లా ఉంటయి.

తినడానికి పాలకోవా లేదు గానీ ఉంచుకోవడానికి మియామాల్కోవా కావాలన్నడంట.
ఇసుమంత అందం లేదు కానీ సమంత సోకులా?
ఆలుగడ్డలు అమ్మేటోళ్లు, కల్లు గీసుకునే వారికి రాజకీయ భిక్ష పెట్టినం.
శశిథరూర్ గాడిద.
మంత్రి శ్రీధర్‌బాబుది మేనేజ్‌మెంట్ కోటా.
లాగులో తొండలు ఇడుస్తా, డ్రాయర్ ఊడబీకుతా.
చెట్టుకు కట్టేసి కొట్టి, ఉరి తీస్తా.
నీకు హాఫ్ నాలెడ్జ్, పెద్దాయనకు ఫుల్ నాలెడ్జ్
(అసహ్యమైన హావభావాలతో)

ఇవీ రేవంత్ మాటలు. ఇందులో వ్యక్తులను, పార్టీలను టార్గెట్ చేసుకొని మాట్లాడినవి నీచంగా ఉన్నయి. మరీ ముఖ్యంగా మహిళలు, బహుజన వర్గాలను ఉద్దేశించి చేసిన 'వల్గర్' వ్యాఖ్యలు ఎన్నో! తాజాగా మొన్న అసెం బ్లీలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలను ఉద్దేశించి 'ఈ అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుంది' అన్నరు రేవంత్! ఆయనకు ఒళ్లంతా అహంకారమే ఉన్నది. మాట్లా డితే జడ్పీ స్థాయి నుంచి ఎదిగిన నాయకుడిని అని చెప్పు కుంటరు. కానీ, ఆయన రాజకీయం మొత్తం బ్లాక్‌మెయిల్, కుట్రలు, కుతంత్రాలు, అక్రమార్జనయే. జడ్పీటీసీగా ఉన్న ప్పటి రేవంత్‌కు, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌కు కొంచెం కూడా తేడా లేదు. ఆయన వ్యక్తిత్వంలో పతనమే తప్ప ఏ మాత్రం పరిణతి లేదు. కాబట్టే మాజీ మంత్రులు, సీని యర్ ఎమ్మెల్యేలు, సహచర రాజకీయ నాయకులు అన్న విచక్షణ కూడా లేకుండా నిండుసభలో ఆనాడు దుర్యోధ నుడిలా వదిరిండు! పైన చెప్పినట్టు ఆయన ఎవరినైనా ఏ మాటైనా అనగలడు. సామాజికంగా ఎన్నోరకాల అణచివే తలకు గురయ్యే వర్గాలపై కూడా ఆయన వెటకారంతో మాట్లాడిన మాటలు చరిత్ర రికార్డు చేసుకున్నది.

మనిషికి ఉండాల్సిన సున్నితత్వం లుప్తమై, అత్యంత అవమానకరమైన భాషలో తరచూ మాట్లాడే రేవంత్ ముఖ్యమంత్రిగా ఉండటానికి అర్హుడా? కాంగ్రెస్‌కు వేరే దిక్కు లేదా? 139 ఏండ్ల పార్టీకి ఇంత దౌర్భాగ్యమా? రాజ కీయ ఉత్థాన పతనాలు ఎట్లున్నా, ఒక మనిషిగా రాహుల్ గాంధీకి సంస్కారి అనీ, సున్నిత మనస్కుడనీ పేరున్నది. బీజేపీని ఎదుర్కోవడంలోనూ, ఆ పార్టీకి వ్యతిరేకంగా కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణి చూపడంలోనూ రాహుల్ పరిణతి చూపారని జనాంతికంగా అనుకునే మాట. మరి పదేండ్ల తర్వాత అధి కారంలోకి వచ్చిన పార్టీ, ఒక వ్యక్తి కారణంగా భ్రష్టు పట్టి పోతూ ఉంటే, ఎందుకు ఊరుకుంటున్నట్టు? రాహుల్‌ను అభిమానించే యువతకు ఎలాంటి స్ఫూర్తి ఇస్తున్నది రేవంత్ నేతృత్వంలోని పార్టీ, ప్రభుత్వమూ? రాహుల్ గురించి అసోం ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడితే ఖండించిన కేసీఆర్ నుంచి ఏమైనా విలువలు గ్రహించగ లరా కాబోయే ప్రధానమంత్రి అభ్యర్థి?

'నమస్తే తెలంగాణ' పత్రికలో వచ్చింది కాబట్టి, ఈ వ్యా సం రేవంత్‌కు, కాంగ్రెస్‌కు నష్టం చేసి, బీఆర్ఎస్‌కు లాభం చేయడానికి ఉద్దేశించినదే అని మీలో ఎవరికైనా అనిపిస్తే, దయచేసి కాసేపు ఆ ఆలోచన పక్కనపెట్టి ఆలకించండి!

ఎట్లాంటి తెలంగాణ ఎట్లయింది ఇపుడు? పార్టీల గోల వదిలేసి, తెలంగాణ బిడ్డలుగా చెప్పండి! మీ ఇంట్లో, మీ ఊర్లో, మీ ప్రాంతంలో ఈ ఎనిమిది నెలల్లో వచ్చిన మార్పులు మీరు కోరుకున్నవేనా? మీకు సంతోషం ఇస్తు న్నవేనా? అభివృద్ధి-సంక్షేమం ఎటూ అటకెక్కింది. ఇపుడు

తెలంగాణ అనాదిగా నిలుపుకొన్న సంస్కారయుత విలు వలు పూర్తిగా మాయమవుతున్నయి కదా? కాంగ్రెస్ ప్రభు త్వంలోని మంత్రులు, అధికారుల ఆలోచన, ఆచరణ, నడ వడిక రోజూ కథలుగా చదువుతూనే ఉన్నం కదా? బూతులు మాట్లాడే మంత్రులు, ఎవరికీ బాధ్యత వహిం చని అధికారులు, జనంపై జులుం చేస్తున్న పోలీసులు... ఇంకా అన్యాయం ఏమంటే, మాటల్లో చెప్పలేని నీచ త్వంతో కథనాలు వండి వారుస్తున్న యూట్యూబ్ చానెళ్లు... జర్నలిస్టులు కానివారు, అధికార పార్టీ ప్యాకేజీకి అమ్ముడుపోయి జనానికి నిజాలు తెలియనివ్వని మీడియా, ఇదేనా మనం కోరుకున్న తెలంగాణ?

> **అణువణువునా కులపిచ్చి, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, అక్రమార్జన, మితిమీరిన స్వార్థం మూర్తీభవించిన వారు అధికార పార్టీ ప్రతినిధుల్లో ఎందరో ఉన్నరు. వారందరి ముఠా నాయకుడు రేవంత్‌రెడ్డి. తెలంగాణ ఎటు పోతేనేమి, కాంగ్రెస్ ఎట్లా మునిగితేనేమి అనుకుంటున్నడు ఆయన. కాంగ్రెస్ రక్తం లేని పచ్చ నాయకులను తనచుట్టూ పెట్టుకొని రేపటి కోసం కుటిల వ్యూహం పన్నుతూ ఉన్నడు. కాబట్టే, టీడీపీ మద్దతుదారులు ఇరు రాష్ట్రాల నుంచి కూడా రేవంత్‌ను వెనకేసుకు వస్తూ ఉంటరు. నాకు ఒక ఆంధ్రావాసితో ఈ మధ్య జరిగిన సంభాషణ ఉత్సుకత రేకెత్తించేది మాత్రమే కాక వారి రాజకీయ వ్యూహాలను ప్రస్ఫుటం చేసేదిగా ఉంది.**

నేను: 'సీమాంధ్ర పాలకులైన వైఎస్సార్, చంద్రబాబులు వివక్ష చూపిన్రు అనే మనం కొట్లాడి తెలంగాణ తెచ్చు కున్నాం' అన్నరు కదా అసెంబ్లీలో రేవంత్ రెడ్డి. చంద్రబా బును అంత మాట అన్నా కూడా మీరు ఆయనను మిత్రు డిగా భావిస్తారు ఎందుకు?

అతను: సార్, ఆయన మనస్ఫూర్తిగా ఆ మాట అనలే దని మాకు తెలుసు, ఆయనకు తెలుసు, చంద్రబాబుకూ తెలుసు. మరి చంద్రబాబు వల్లనే హైదరాబాద్‌కు 24 గంటల కరెంటు, తద్వారా అభివృద్ధి సాధ్యమైంది అని అదే సభలో అన్నరు. పదేండ్ల తన లాయల్టీ చెక్కు చెదరదని కూడా ఢంకా బజాయించి చెప్పారు. రాజకీయ అవసరాల కోసం ఆయన చంద్రబాబుపై ఎప్పుడైనా ఒక మాటన్నా ఆయన మా మనిషని ప్రపంచమంతా తెలుసు.

నేను: అవును...

అతను: అసలు ఏ ముఖ్యమంత్రి కూడా చేయని పని కులసంఘం సభకు హాజరవడం, వారికోసం ఏమైనా చేస్తా మనడం. మొన్న మా సీఎం ఆ పనిచేశారా లేదా?

నేను: గుడివాడ నుంచి మాట్లాడుతూ మా సీఎం అంటారేమి?

అతను: ఊర్కొండి సార్... ఆంధ్రా-తెలంగాణ ఇపుడు రెండూ మావే. ముందుముందు ఇంకా చూస్తారు మీరు!

> **అదీ మిత్రులారా, వారి దిలాసా! పోయినేడాది మరో ఆంధ్రావాసి అన్నరు రాష్ట్ర విభజన రాజ్యాంగ వ్యతిరేకం అని. ఆ మేరకు ఉండవల్లి అరుణ్ కుమార్, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి వేసిన కేసు సుప్రీంకోర్టులో ఉన్నది. ఇరు రాష్ట్రాలు ఎప్పటికైనా కలిసిపోతాయనేది కేవలం ఆశ కాదు, వారి ఆకాంక్ష.**

వివేక భ్రష్టత ఎన్ని ఇక్కట్లు తెచ్చిపెడుతుందో వివరిస్తరు కదా భర్తృహరి, 'ఆకాశంబున నుండి, శంభుని శిరం బందుండి...' పద్యంలో. రేవంత్‌రెడ్డిలో వివేకం నశించిపో యిన దృశ్యాన్ని అసెంబ్లీ వేదికగా రాష్ట్రమంతా నేడు చూస్తు న్నది. అయితే ఈ చీప్ బుద్ధి ఆయనకు సీఎం అయినాక వచ్చింది కాదు, మొదటి నుంచీ ఆయన క్యారెక్టర్ అంతే. అసలు క్యారెక్టర్ లేని వారిని కూడా 'ఆయన క్యారెక్టర్ అంతే' అని అనాల్సి రావడం భాష చేసుకున్న దురదృష్టం!

'హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా మరో పదేండ్లు పొడిగించాలని మీరంతా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కురండి' అంటూ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయపక్షా లకు విజ్ఞప్తి చేశారు జేడీ లక్ష్మీనారాయణ. హైదరాబాద్ మాదాపూర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'అన్న క్యాంటీన్' వెలిసింది, 'తెలంగాణలో పలుచోట్ల ఇంకా తెరుస్తాం' అన్నారు నిర్వాహకులు. చంద్రబాబునాయుడు సీఎం అయినాక హైదరాబాద్ వచ్చినపుడు ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు 'మీరు మా నుంచి తప్పించుకోలేరు, మేము మళ్లీ వచ్చాం, మీ సంగతి తేలుస్తాం' అన్నట్టు ఉంది. ఆయన అనుంగు అనుచరుడు రేవంత్‌రెడ్డి 'జీ హుజూర్' అంటూ ఎప్పుడైనా, దేనికైనా సిద్ధంగా ఉంటారు కాబట్టి!

'De omnibus dubitandum' (అన్నిటినీ సందే హించు) అంటారు ఫ్రెంచ్ తాత్వికుడు రెనే కార్టే. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న రాష్ట్రం, పదేండ్ల కాలంలోనే ఎన్నో రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన రాష్ట్రం ఈనగాచి నక్కల పాలు కావొద్దు. కాబట్టే, మనకు జాగరూ కత అవసరం. బీఆర్ చోప్రా మహాభారత్ సీరియల్‌లో 'కాలం' లాగా మనం నిర్మోహంగా, నిర్మొహమాటంగా చూడగలిగితే ఎన్నో విషయాలు అర్థమవుతయి.

చంద్రబాబుపై తన లాయల్టీని గొప్పగా చెప్పుకుంటరు రేవంత్ రెడ్డి. పదేండ్లు పనిచేసిన కదా, వారి పట్ల గౌరవం చూపాలా వద్దా అంటూ అదేదో గొప్ప విలువలా మాట్లా డుతరు! చంద్రబాబు ఎవరి ప్రతినిధి? ఎవరి పాలకుడు? రెండు వారాల కిందనే కదా, సీఎం అయినాక 'రాష్ట్ర విభ జన జరుగుతుందని అనుకోలేదు' అన్నరు విజయవా డలో! ఆయన తెలంగాణ వ్యతిరేకత జగమెరిగిన సత్యం కదా? రేవంత్‌కు తెలంగాణ ఆత్మ లేకపోవచ్చు, కనీసం ఈ నేల మీద పుట్టినందుకు కొంచెమైనా ప్రేమ ఉండాలి కదా? ఇక్కడి మట్టి పట్లా, ఇక్కడి మనుషుల పట్లా? ఇక్కడ సీఎంగా ఉండి, పక్క రాష్ట్ర సీఎంకు విధేయత న్యాయమా? పైగా అదొక విలువా?

> **'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్యాయపు హామీలకు మోసపోయి అధికారం ఇచ్చినం. ఇపుడు ఫలి తాలు అనుభవిస్తున్నాం' అంటూ లెక్కకు మిక్కి లిగా జనం తమ గోడు సోషల్ మీడియాలో వెళ్లబో సుకుంటున్నరు. గ్రామీణులు, అందునా మహిళలు అయితే జంకూ గొంకూ లేకుండా తమ ఆక్రోశాన్ని బూతుల రూపంలో వెలిబుచ్చుతున్నరు. కడుపు మండినపుడు niceties కుదరవు కదా!**

అసెంబ్లీ ఎన్నికల్లో మోసం అట్లుండగా, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఎనిమిదేసి ఎంపీలు గెలుచుకున్న కాంగ్రెస్, బీజేపీ నేడు తెలంగాణ అన్న రాష్ట్రం ఉందన్న విషయమే మరిచిపోయి బడ్జెట్‌లో మొండి చేయి చూపిస్తే ఉసూరుమంటున్నం. పోనీ, కేసీఆర్ అన్నీ చేసి పెట్టిండు కదా, సవ్యమైన పాలన అందించవచ్చు కదా అనుకుంటే కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో, అరాచకపు అలవాట్లతో, అవినీతి నాయకులతో తెలంగాణను వందేండ్లు వెనక్కి తీసుకుపోతున్నది. ఇందుకు కంకణబ ద్ధుడైన గుంపు మేస్త్రీయే అసలు దోషి. ఒక కాంగ్రెస్ మాజీ ఎంపీ చెప్పినట్టు 'రేవంత్‌రెడ్డి లాంటివాడు కాంగ్రెస్ పార్టీలోనే కాదు, రాజకీయాల్లోనే ఉండొద్దు, అన్నిటికీ అంటే మకిలి ఆయన'!

> **రేవంత్‌రెడ్డి దిగజారుడుతనాన్ని ఖండించడం ఒక్క బీఆర్ఎస్ పార్టీ పని మాత్రమే కాదు, మహిళా నాయకుల బాధ్యత మాత్రమే కాదు. మొత్తం తెలంగాణ సమాజం ఛీత్కరించాలి. ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పి, తన ప్రవర్తన మార్చుకోవడమో, లేదా పదవి నుంచి దిగిపోవడమో, లేదా రాహుల్‌గాంధీ అయినా ఆయనను దించేయడమో జరిగేంతవరకు ఒత్తిడి తేవాలి!**

ఇది విలువల విషయం! సంక్షోభ సమయం!!

బీఆర్ఎస్‌ను కాదనుకొని తప్పు చేశామా?

ఫిరోజ్ ఖాన్
96404 66464

2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఏపీ, బీహార్ రాష్ట్రాలకు కేంద్రం భారీగా కేటాయింపులు చేసింది. దశాబ్దం తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటం ఈ రెండు రాష్ట్రాలకు కలిసివచ్చింది. ఈసారి బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో మిత్రపక్షాల మద్దతు అనివార్యంగా మారింది. దీంతో కేంద్ర బడ్జెట్‌లో బీహార్, ఏపీ రాష్ట్రాలకు ఎన్డీయే సర్కార్ నిధుల వర్షం కురిపించింది.

ఏపీలో అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల సాయంతో పాటు పోలవరం నిర్మాణానికి సాయం, వెను కబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని ప్రక టించింది. బీహార్‌లో రోడ్ల అభివృద్ధికే రూ.26 వేల కోట్లు కేటాయించింది. అదే సమయంలో తెలంగాణకు బడ్జెట్‌లో గుండు సున్నా మాత్రమే ఇచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీ లకు పూర్తిస్థాయిలో మద్దతిచ్చి, ప్రాంతీయ పార్టీని పట్టించుకోక పోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమైంది.

రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టాన్ని బీజేపీ నేతృత్వంలోని కేంద్రం పట్టించుకోవడం లేదు. విభజన హామీలను సాధించుకునేందుకు మొదట్లో కేంద్రంతో బీఆర్ఎస్ ప్రభుత్వం సఖ్యతతోనే వ్యవహరించింది. అయినా వివక్ష చూపిస్తుండటంతో తర్వాత బహిరంగంగా నిరసన తెలపాల్సి వచ్చింది.

> **అయితే రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నిధులు తెస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి.. మోదీని 'పెద్దన్న' అని సంబోధించారు. ఢిల్లీ వెళ్లి ప్రధానితో పాటు కేంద్ర మంత్రులకు వినతులను అందజేశారు. అయినా తెలం గాణకు మొండిచెయ్యే ఎదురైంది. దీంతో ఆయన కూడా నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించి నిర సన తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది.**

దశాబ్ద కాలంగా తెలంగాణ డిమాండ్లను పట్టించుకోని కేంద్రం ప్రస్తుత బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. పాలమూ రు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసేలేదు. ఐటీఐఆర్‌పై స్పందించలేదు. మూసీ ఆధునికీకరణకు నిధులు అందించాలని స్వయంగా సీఎం కోరినా పట్టించుకోలేదు. మరోవైపు కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) కింద ఇచ్చే నిధుల్లోనూ కోత విధిస్తున్నది. ఇలా.. ప్రతి విషయంలోనూ రాష్ట్రానికి అన్యాయమే జరుగుతుండటంతో రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తెలంగాణపై బీజేపీ వివక్ష చూపుతున్నదని మరోసారి స్పష్టమైపోయింది.

2014, 2019 పార్లమెంట్ ఎన్నికలకు భిన్నంగా ఈ సారి జాతీయ పార్టీలను ప్రజలు ఆదరించారు. అయితే రెండు పర్యా యాలు కూడా కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజారిటీ రావడంతో ప్రాంతీయ పార్టీల మద్దతు అవసరం పడలేదు. దీంతో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిచినా.. కేంద్రంపై బీఆర్ఎస్ అనుకున్నంతగా ఒత్తిడి తేలేకపోయింది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రజలు చెరో 8 స్థానాలను కట్టబెట్టారు. కేంద్రంలో మిత్రపక్షాలు, ప్రాంతీయ పార్టీల మద్దతు అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు తెలంగాణ ప్రజలు గెలిపించిన 8 మంది ఎంపీల పాత్ర ఎంతో కీలకంగా మారింది. అయినప్పటికీ తెలంగాణకు మాత్రం ప్రయోజనం చేకూరలేదు. నిధులు తేవడంలో వారు పూర్తిగా విఫలమయ్యారు. 8 సీట్లతో కాంగ్రెస్‌కు విపక్ష హోదా దక్కిందే తప్ప తెలంగాణకు నిధులు మాత్రం రాలేదు. అదే సమయంలో గతంలో వలె బీఆ ర్ఎస్ కనీసం పది సీట్లు గెలిచి ఉంటే.. కేంద్ర ప్రభుత్వ ఏర్పా టులో కీలకంగా మారేది. తద్వారా తెలంగాణకు ప్రయోజనం చేకూరేది. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు నెరవేరేవి. అందుకే ఇప్పుడు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్‌ను దూరం చేసుకొని తప్పు చేశామా? అని ప్రజలు మథనపడుతున్నారు.

వందేండ్ల ఒలింపిక్స్‌లో మనమెక్కడ?

'గుమ్మిల వడ్లు గుమ్మిల్నే ఉండాలె.. గూటమోలె పిల్లలుండాలంటే ఎట్లా?' అనే సామెత మన క్రీడారంగానికి సరిగ్గా సరిపోతుంది. దేశంలో క్రీడాకారులు లేరా అంటే లక్షల్లో ఉన్నారు. సత్తా లేదా అంటే సరి పడా ఉన్నది. కానీ, ప్రోత్సాహమే సున్నా. ప్రభుత్వాల నుంచి అదే కరువైంది. చిన్ననాటి నుంచే క్రీడ లను ప్రోత్సహించే వాతావరణం మన దేశంలో కరువైంది. దేశంలో మైదానాలు లేని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలే అధికం. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఆట లెలా ఆడుతారు? క్రీడల్లో ఎలా రాణిస్తారు? అందుకే విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు.

లట్టుపల్లి విక్రమ్
97015 87979

జనాభా రీత్యా యావత్ ప్రపంచంలో మన దేశానిదే అగ్రస్థానం. 142.5 కోట్ల జనాభా ఉన్న చైనాను ఎప్పుడో అధిగమించిన మన దేశం 144.17 కోట్లకు చేరుకున్నది. తాజా బడ్జెట్‌లో కేంద్రం క్రీడా రంగానికి రూ.3,442.32 కోట్లు కేటాయిం చింది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఇదే అత్యధిక మొత్తం. అయినా, ఇది మొత్తం బడ్జెట్‌లో 1.65 శాతమే. అంటే.. ఏడాదికి ఒక రికి రూ.23.90 కేటాయించారన్న మాట. అంటే.. నెలకు ఒకరికి కేవలం రెండు రూపా యలు. మనదేశంలో 14 ఏండ్లలోపువారు 24 శాతం, 10-17 ఏండ్లలోపు 17 శాతం, 10-24 ఏండ్లలోపువారు 26 శాతం మంది ఉన్నారు. ఒక్కొక్కరికి నెలకు రెండు రూపా యలు కేటాయిస్తే క్రీడల్లో ఎలా రాణిస్తారు? అందుకే వందేండ్ల విశ్వక్రీడా వేదిక ఒలింపిక్స్ చరిత్రలో మనం చాలా వెనుకబడి ఉన్నాం. అనేక దేశాలు పదుల సంఖ్యల్లో పతకాలు కైవసం చేసుకుంటుంటే.. ఆపసోపాలు పడి సాధించే ఒకటో రెండో కాంస్య పతకాలతోనే మనం సంబురపడిపోతున్నాం. ప్రధాని నుంచి ప్రముఖుల వరకు ప్రశంసలు కురిపిస్తు న్నారు. సాధించినదానికి సంతృప్తి పొంది అదే విజయమనుకొని పొరపడుతున్నాం. అందుకే జనాభాలో అగ్రభాగాన ఉన్న భారత్.. విశ్వక్రీ డల్లో 41వ ర్యాంకు దగ్గరే ఆగిపోయింది.

'మా బడిలో ఆటలు ఎక్కువ ఆడించేవారు. రోజూ సాయంత్రం నేను స్నేహితులతో కబడ్డీ ఆడేవాడిని. కొన్నాళ్లకు నేనే స్కూల్ కబడ్డీ జట్టుకు కెప్టెన్‌ను అయ్యా. అందరిని కలుపుకొని వెళ్తూ ఒక్కమాట మీద ఉండేలా చూస్తూ రోజూ కబడ్డీ ఆడేవాడిని. ఒకరకంగా చెప్పాలంటే కబడ్డీ ఆటే నాకు నాయకత్వ లక్షణాలు నేర్పింది' అని ఇటీవల ప్రధాని మోదీ చెప్పారు. కానీ, మాన వాభివృద్ధిలో ఎంతో కీలకపాత్ర పోషించే క్రీడా రంగానికి నిధులు కేటాయించేందుకు మన పాలకులకు మనసు రావడం లేదు. 5 ట్రిలి యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిది ద్దాలనుకుంటున్న మోదీ.. ఆటలను ఎందుకో పట్టించుకోవడం లేదు. అందుకే విశ్వక్రీడా వేది కపై మన ఖ్యాతి వెలవెలబోతున్నది.

ప్రస్తుతం పారిస్ ఒలింపిక్స్‌లో 32 క్రీడాం శాల్లో 329 పతకాలకు పోటీలు జరుగుతు న్నాయి. 200కు పైగా దేశాల నుంచి 10,500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. భారత్ నుంచి 117 మంది క్రీడాకారులు 16 విభాగాల్లో పోటీ పడుతున్నారు. అంటే సుమారు 1.10 కోట్ల మందికి ఒక్కరు చొప్పున భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. 1896లో ఆధునిక ఒలింపిక్స్ ప్రారంభం కాగా, భారత క్రీడాకారులు ఇప్ప టివరకు 25 సార్లు పాల్గొన్నారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో అత్యధికంగా ఏడు పత కాలు గెలవడమే మన రికార్డు. ఒకే ఒలింపి క్స్‌లో మనం పట్టుమని పది పతకాలు గెలుచు

కోలేకపోతున్నాం. గత 12 దశాబ్దాల ఒలిం పిక్స్ చరిత్రలో భారత్ మొత్తం 35 పతకాలు మాత్రమే గెలుచుకోగలిగింది. వీటిలో 10 స్వర్ణ, 9 రజత, 16 కాంస్య పతకాలున్నాయి. ఒలింపిక్స్‌లో మొత్తం 204 దేశాలు తలపడు తుంటే 2020 టోక్యో ఒలింపిక్స్ పతకాల పట్టి కలో భారత ర్యాంకు 47. అంటే క్రీడల్లో మనం ఎక్కడ ఉన్నామో ఇట్టే అర్థమవుతుంది.

1896లో ఆధునిక ఒలింపిక్స్ ప్రారంభ మైనా భ